

## సమగ్ర సమాచారానికి ప్రాధాన్యత

### జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం /జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సర్వేలో ప్రతికుంబానికి సంబందించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి తప్పులకు తావులేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.అది వారం భూపాలపల్లి మున్సిపల్ పరిదిలోని సుబాష్ కాలనీలో జరుగుతున్న సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాది,రాజకీయ కుల సర్వేను కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబందించిన సమగ్ర సర్వే సమాచారాన్ని తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న సమాచారం నమోదు విధానాన్ని స్వయంగా తనిఖీ చేసి వారిని అభినందించారు. వేగాన్ని పెంచడంతో పాటు తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సర్వే నోడల్ అధికారి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 3,107 మంది హాజరు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** మొదటి రోజు గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొదటి రోజు జరిగిన పరీక్షకి 5446 మంది అభ్యర్థులకు గాను 3107 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పట్టణంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ కనకరాజును ఏర్పాట్లపై, మౌలిక వసతుల కల్పనలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో గోపిరామ్, చీఫ్ సూపరిండెంట్ కనకరాజు, తహశిల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ పాల్గొన్నారు.

## 19న ప్రజాపాలన విజయోత్సవ సభ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఈ నెల 19న వరంగల్‌లో ప్రజాపాలన విజయోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందని, ఈసభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకావడం జరుగుతుందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ వరంగల్ లో ఈనెల 19న నిర్వహించే ప్రజాపాలన వియోత్సవ సభ విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలాలి..




**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** ఈ నెల 19న హన్మకొండలో జరిగే మహిళా సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నాడని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న ఈ సదస్సుకు పార్టీకి చెందిన మహిళలతో పాటు లీడర్లు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలు, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సమసమాజ స్థాపన కోసం రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతుందన్నారు. మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, జమాల్ షరీఫ్, బడికె ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందన



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ పరిధి 55వ డివిజన్ భీమారంలో కమల్ జిమ్ సెంటర్‌లో శిక్షణ పొందిన క్రీడాకారులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. తమిళనాడులో ఈ నెల 22, 23న జరిగే సౌత్ ఇండియా నేషనల్ పరవ్ లిఫ్టింగ్ గేమ్స్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. కోచ్ కమల్ నేషనల్ జిమ్ భీమారంలో శిక్షణ తీసుకుంటున్నారు. హన్మకొండ జిల్లాకు చెందిన 52 కేజీల విభాగంలో వాస్కుల నీషంక, 74 కేజీల విభాగంలో దొంగల పవన్, 105 కేజీల విభాగంలో దొంగల పవన్, 105 కేజీల విభాగంలో సిద్ధబోయిన ప్రణయ్‌ను కోచ్, హన్మకొండ జిల్లా సెక్రటరీ సంఘాల కమల్‌ను తెలంగాణ రాష్ట్రానికి.. వర్ధన్నపేట నియోజకవర్గానికి.. హన్మకొండ జిల్లాలకు మంచి పేరు తీసుకరావాలని, పథకాలు సాధించి క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పది లీటర్ల గుడుంబా పట్టివేత



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పోలీసులు ఆదివారం 10 లీటర్ల గుడుంబా పట్టుకున్నారు.నిషేదిత గుడుంబా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బస్టాండ్‌లో ఎస్సై పవన్ కుమార్ పోలీసుసిబ్బందితోకలిసి తనిఖీలు చేపట్టారు. మహా ముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన నూనావత్ రాజశేఖర్,రాళ్లబండి లక్ష్మణ్ వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.గుడుంబా తరలిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

# తక్షణం హమాలీల రేట్ల జిఒ విడుదల

### సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్



**ప్రజాపక్షం/నర్సంపేట:** సివిల్ సప్లస్ హమాలీల పెంచిన రేట్ల జీవోను తక్షణమే విడుదల చేయాలని, నర్సంపేట పట్టణంలో ఆదివారం ఉదయం సివిల్ సప్లైస్ గోదాం ప్రాంగణం యందు హమలి కార్మికుల రేట్ల పెంపుపై జీవోను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లో ఒప్పందం ప్రభుత్వంతో చేసుకునే ఆనవాయితీ ఉంటుంది. కానీ ఒప్పందం అయ్యి తొమ్మిది నెలలు అయినా రేట్లో ఒప్పందం చేయక కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ ముందు అక్టోబర్ 3, 2024 నూతన రేట్ల ఒప్పందం చేసుకొనడం జరిగిందని, క్వింటాను 29 బైలు, బోనస్ 7500, సీట్ బాక్స్, రూ. 900 బట్టల కుట్టుకూలీ, 1600 హమాలీలకు ఇన్సూరెన్స్ వర్తింపచేయడం జరిగిందన్నారు. కాని ఇప్పటికి వరకు జీవోను విడుదల చేయలేదు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ నెల 30 వరకు జీవో విడుదల చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో గతంలో మాదిరిగా సమ్మెకు వెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యారంగంపై చిన్నచూపు




**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణ రెడ్డి భవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు.జయశంకర్ జిల్లాలో ఉన్న యూనివర్సిటి పిజి కళాశాలలకు సొంత భవనాలు లేవని, వాటిని సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గర్ల్స్, బాయ్స్ హస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, పోతుల పవన్, లక్ష్మణ్, చల్లూరి రక్షిత, రాజుల శివ, రేణిగుంట్ల రాజు, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

# 19న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం

### కలెక్టర్ ప్రావీణ్య, ఎంఎల్ఏ నాయిని రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** కాళోజీ కళాక్షేత్రం మిగిలిన పనులు మొత్తం రేపటికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి సందర్శించి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ నెల 19న కళాక్షేత్రం ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. కళాక్షేత్రంలో ఏమైనా చిన్న చిన్న పనులు ఫినిషింగ్, ఎలక్ట్రిసిటీ, ఫౌంటెన్ మొదలైన పనులు రేపటికల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు తో కలిసి హాలులోని ఎలక్ట్రిసిటీ, సౌండ్ సిస్టం పరిశీలించారు. ప్రారంభోత్సవం రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అక్కడ అధికారులకు ప్రారంభోత్సవం సందర్భంగా చేయవలసిన పనులపై సూచనలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న హయగ్రీవాచారి మైదానంలో హెలిపాడ్‌ను సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యు ఎం సి మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పిఒ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే అధికారులతో చర్చించండి




### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** గ్రూప్ 3పరీక్షలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఆదివారం గ్రూప్3 పరీక్ష లు జరుగుతున్న బాలసముద్రంలోని శ్రీనివాస గురుకుల్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎలాంటి అ సౌకర్యం కలగకుండా అని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు ఎ లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని పరీక్షా కేంద్రం సూపర్డెంట్ కు సూచించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులందరూ సమన్వయంతో నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్, అధికారులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డి పనితీరు అద్భుతం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పట్ల నిరంతరం పనిచేస్తూ ఆదర్శ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి పనితీరు బాగుందని, ఆయనను మరోమారు ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలోముఖ్య అతిథిగా మాట్లాడుతూ వచ్చే మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోమారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలన్నారు. ఆయన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారన్నారు.ఆయనను మరోమారు మండలికి పంపించడం మనందరి కర్తవ్యమన్నారు. రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, శ్రీనివాస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి సహకారం



**ప్రజాపక్షం/కమలాపూర్:** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును కమలాపూర్‌వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. చైర్మన్ గా ఎన్నికైన ఝాన్సీరాణికి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

## తొమ్మిది నెలల్లోనే పదేండ్ల అభివృద్ధి




### పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్‌రెడ్డి

**ప్రజాపక్షం/పరకాల :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తొమ్మిది నెలల్లోనే పదేండ్ల బిఆర్ఎస్ కాలంలో చేసిన అభివృద్ధి చూపెట్టిందని పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రేవూరి మాట్లాడుతూ రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ నెల 19న వరంగల్‌లో జరుగనున్న సిఎం బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బూత్ స్థాయిలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సభలో భాగస్వాములు కావాలని కోరారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితులకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలోనే నూతన విద్యా విధానం, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ కాస్మోటిక చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, నాయకులు దొమ్మటి సాంబయ్య, కట్కూరి దేవేందర్‌రెడ్డి, దేవేందర్, కొయ్యడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రులకు నిరంతరం అండగా ఉంటా

### రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్




**ప్రజపక్షం/వరంగల్ టౌన్ :** గంగపుత్రులకు అండగా ఉంటానని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. హన్మకొండ జిల్లా నయీంనగర్(బెస్త) గంగపుత్ర సంఘం ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను ఆదివారం సన్మానించారు. నయీంనగర్ బెస్త గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశానికి గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పాక ఓంప్రకాష్, నగర అధ్యక్షుడు తత్తరి లక్ష్మణ్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ ఫిషరీస్ పద్మ మహిపాల్, ఉపాధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి గరిగె నరేంద్రపాల్, ప్రధాన కార్యదర్శి ముద్రగడ రాజేంద్రప్రసాద్, పాక శ్రీనివాస్ రిటైర్డ్ డీఈ ఆర్‌అండ్‌బీ హాజరయ్యారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. తాను మీ బిడ్డగా ఇక్కడికి వచ్చానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగాగంగపుత్రులకుఏ సమస్య వచ్చినా ముందుంటానని, మన పిల్లలువిద్యతోపాటు రాజకీయాల్లో ముందంజలో ఉండాలన్నారు. త్వరలో నయీంనగర్ గంగపుత్ర సంఘానికి కార్యాల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యేలతో మాట్లాడి స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆశీర్వాదంతో చైర్మన్‌గామీ ముందుకు వచ్చానన్నారు. బెస్త యువజన సంఘం అధ్యక్షుడు కూర ప్రణయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ముద్రగడ సుమంత్, కోశాధికారి జీవుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గబ్బెట వెంకట రాహుల్, బెస్త గం గపుత్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మంగిలిపెల్లి స్వప్న, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి స్వర్ణలత, ఉపాధ్యక్షుడు కంటే పద్మ,గరిగే మహాలక్ష్మి ,కన్నఉమేశ్వరి, చంద్రగిరి రాజశ్రీ, కోశాధికారి డోలి సరిత, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి స్వర్ణలత, సహకార కార్యదర్శి రాసగట్ల ప్రీతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీరటి చంద్రయ్యఅన్నారు. ఆదివారం వల్మిడిలోని 5వ వార్డులో సైడ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వార్డులలో సిసి రోడ్ల నిర్మాణం, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వల్మిడి రామాలయ దేవస్థాన చైర్మన్ వాసూరి రవి, సోమనారాయణ, పాలెపు సత్తయ్య, నరేందర్‌రెడ్డి, వీరమల్ల వెంకటేశ్వర్లు, బి గోపాల్, కొమురయ్య, ప్రభాకర్, రాజమల్లు, బీసు యాదగిరి, సోమ నర్సయ్య, శ్రీను, ముత్తయ్య, రాజు, అజయ్ పాల్గొన్నారు.

## కడియంపై తప్పడు ఆరోపణలు చేస్తే ఊరుకోం



**ప్రజాపక్షం / వేలేరు :** స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరిపై తప్పడు ఆరోపణలు చేస్తే తాటతీస్తామని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కత్తి సంపత్,మాజీకుడాడైరెక్టర్ బిల్ల యాదగిరి,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీమండలనాయకులపై మండిపడ్డారు.ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని రెడ్డిసంక్షేమభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేషంలో వారుమాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు,ధర్మసాగర్ మండలాలమధ్యఉన్న ఇనుపరాతి గుట్టల సమీపంలోని భూమి రోజురోజుకు పలువివాదాలకు దారితీస్తోంది ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూమి ఉం డగా కొంతభూమి అటవీశాఖకు సంబందించిన భూమిఅని అటవీశాఖవారు గతంలోనే కలెక్టర్ ఆద్వర్యంలో గుట్టపైకి ట్రెక్కింగ్ చేశారని ఈప్రాంతాన్ని టూరిజం చేయాలనే ఉద్దేశంతో సరిహద్దువరకు ట్రెంచింగ్ చేసి పలురకాల మొక్కలు నాటారని పలువురు తెలుపగా ఇరుమండలాలకు చెందిన కొంతమంది రైతులు ఇదిమాపట్టా భూమి ఈభూమిలో ఎన్నో ఏళ్లుగా సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, గతప్రభుత్వంలో భూసమస్యను పరిష్కరించాలని పలుమార్లు ని యోజకవర్గ శాసనసభసభ్యులను సంప్రదించినా ఫలితం లేకపోవడంతో ప్రభుత్వకార్యాలయాచుట్టూ తిరుగుతూ తమ భూముల సమస్యలు పరిష్కరించాలని మొరపెట్టుకుంటుండగా ఇటీవలే స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరిని కలిసి భూసమస్యలు పరిష్కరించాలని విన్నవించగా కలెక్టర్,ఆర్డిఒ వద్దకు పిలిచి భూసమస్యపరిష్కరించాలని తెలుపగా కొంతమంది బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ రాజయ్య వర్గీయులు ఇది ప్రభుత్వానికి చెందిన భూమి అని భూమిని వరంగల్ ఎంపి కడియం కావ్య భర్త నజీరు అక్రమంగా పట్టాచేసుకుంటున్నారనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ వేలేరుమండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీకుడా డైరెక్టర్ బిల్ల యాదగిరి,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్ ధ్వజమెత్తారు. కొంతమంది స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసి చాడ సరిత, భూపతి,తదితరులు అవగాహనలేక అవాకులు చెవాకులు పేలుతున్నారని, ఇలాంటి వారు నిజనిరూపణకై అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు రావాలన్నారు. కాంగ్రెస్‌మండలనాయకులు కత్తి సంపత్, బిల్ల యాదగిరి, మల్లికార్జున్, రవిందర్‌యాదవ్, గోదల రాజిరెడ్డి, వల్లపురెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

## తొలిరోజు 1,687మంది గైర్హాజరు

### జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల,సంఘమిత్ర కళాశాలలో గ్రూపు3 పరిక్షా కేంద్రాలను కలెక్టర్ రాహుల్ శర్మ అదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ 3 పరీక్ష నిర్వహనలో టిజిపిఎస్సీ నిబందలను పకడ్బందిగా అమలు చేయాలని చీఫ్ సూపరిండెంట్, ఇన్విజిలెటర్లకు సూచించారు. జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కావలసిన మౌళిక వసతులు కల్పించామన్నారు. మొదటి రోజు జిల్లాలో 3700 అభ్యర్దులకు గాను 2020 మంది అభ్యర్థులు హజరు కాగా 1687 మంది గైర్హాహజరైనట్లు కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరిట వేధిస్తున్న ఆకతాయి అరెస్ట్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మైనర్ బాలికను ప్రేమ పేరుతో వెంటపడుతున్న ఆకతాయిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఆదివారం సిఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంబోడకుంటతండాకు చెందిన బాలికను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి వెంట పడుతున్నారని బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. ఆకతాయిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది యాకూబ్, అశోక్ ఉన్నారు.

